# పరిశుభ్రతను పాటించాలి



ఐఎంయూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న రమేష్

మల్కాపురం, న్యూస్ టుడే: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఇండియన్ మారిటైం యూనివర్సిటి నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ శివకుళుందు అన్నారు. సింధియా పరిధిలో నున్న స్థానిక ఇండియన్ మారిటైం యూనివర్సిటి క్యాంపస్‌లో సోమవారం నిర్వహించిన 'స్వచ్ఛభారత్' ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శివకుళుందు పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే మంచి అలవాట్లు చేసుకోవాలన్నారు. క్యాంపస్ సమావేశానికి పూర్వ ఇన్‌ఛార్జ్ డైరక్టరు యుఎస్ రమేష్ అధ్యక్షత వహించారు. ఐఎంయూ విద్యార్థులకు వ్యాసరచన పోటీలన ఏర్పాటు చేశారు. పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు శివకుళుందు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అధ్యాపకులు విద్యాసాగర్, శిరీష, ముత్తు చెల్వి, పవన్‌కుమార్, అవినాష్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. సమావేశాన్ని జాతీయ సేవా పథకం జిల్లా కార్యక్రమ అధికారిణి ఈపిఎస్ భాగ్యలక్ష్మీ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంయూ అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.